క్లుప్తంగా

సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు



రాజన్న ఆలయంలో ప్రత్యేక యాగశాలను సిద్ధం చేస్తున్న సిబ్బంది

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో ఈనెల 17న జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసున్నారు. ఆలయంలో ప్రత్యేక యాగశాల, ఆలయ చైర్మన్ చాంబర్ ముందు కల్యాణ వేదికను సిద్ధం చేస్తున్నారు.

వైభవంగా ప్రాణప్రతిష్ఠ



రాచర్లబొప్పాపూర్‌లో పాల్గొన్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో ఆదివారం శివాలయంలో ప్రాణప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు పందిర్ల లింగం, సూడిద రాజేందర్, గంట బుచ్చగౌడ్, కిషన్, అంబేడ్కర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్త నర్సయ్య, ఉపాధ్యక్షుడు గడ్డం శివకుమార్, సభ్యులు బిస్క సత్యం, బత్తుల రాములు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందిస్తున్న ఎస్సై అంజనేయులు

కోనరావుపేట: మండలంలోని ధర్మారంలో దశరథ ఆర్గానిక్ ఫార్మ్ సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై అంజనేయులు మొదటి విజేత వీర్నపల్లి జట్టుకు రూ.20వేలు, రెండో విజేత ధర్మారం విజేతకు రూ.10 వేలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. బాలాజీ, తిరుపతి, పొన్నం తిరుపతి, రాజు, పొన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు..

మండలంలోని కనగర్తిలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని యువకులకు ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో జైభీమ్ టీమ్ (విన్నర్), దగడ్ యూత్ (రన్నర్)గా నిలిచారు. పోటీల విజేతలకు అనుపాటి బాపురెడ్డి, భూంరెడ్డి, బడే అంజి, బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

'జగన్‌పై దాడిచేసిన వారిని శిక్షించాలి'

వేములవాడ : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు చొక్కాల రాము అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే శక్తిలేక ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దాడిచేసిన వారెవరైనా వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

'కృష్ణవేణి'లో గ్రాడ్యుయేషన్ డే



సిరిసిల్ల: పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారుల ఆటపాటలు అలరించాయి. ప్రీ ప్రైమరీలో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందించారు. ప్రిన్సిపాల్ రాజురెడ్డి చిన్నారులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోహన్‌రెడ్డికి సన్మానం

రుద్రంగి: నిజామాబాద్ డీసీసీ అధ్యక్షుడు మానాలకు చెందిన తీపిరెడ్డి మోహన్ రెడ్డిని ఆదివారం మానాల కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఆయన అంబేడ్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 10 గంటల నుంచి, మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెస్ ఏఈ జి. ప్రశాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొదురుపాక, వెంకట్రావుపల్లి, వరదవెల్లి, నీలోజిపల్లి, మల్లాపూర్, మాన్వాడ, నర్సింగాపూర్, కొత్తపేట, జగ్గారావుపల్లి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శనీయం..

అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. వివిధ కులసంఘాల నాయకులు, ప్రతినిధులు, నాయకులు చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన దేశానికి, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శనీయమన్నారు. జిల్లాకేంద్రంలోని తెలంగాణ భవన్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ, డీపీవో ఆఫీస్‌లో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, తదితరులు చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ రామారావు తదితరులు పాల్గొన్నారు. పలు పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల టౌన్ : తెలంగాణ భవన్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ నాయకులు



వీర్నపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



వేములవాడ: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అడ్వకేట్లు



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న తోట ఆగయ్య, నాయకులు



బోయినపల్లిలో ..



గంభీరావుపేట: పూలమాలలు వేస్తున్న నాయకులు



కోనరావుపేటలో కేక్ చేస్తున్న నాయకులు



తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ..



చందుర్తిలో..



ముస్తాబాద్: ఆవునూర్‌లో నివాళి అర్పిస్తున్న జెడ్పీటీసీ, తదితరులు



వేములవాడ అర్బన్: నివాళి అర్పిస్తున్న నాయకులు



రుద్రంగి తహసీల్దార్ కార్యాలయంలో ..



సిరిసిల్లటౌన్ : అంబేడ్కర్ చౌరస్తాలో..



చందుర్తి : రామారావుపల్లెలో జయంతి వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ నాగం కుమార్, గ్రామస్తులు

బాధిత కుటుంబాలకు 'ఆది' పరామర్శ



పర్శరాములు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి: మండలంలోని రామరావుపల్లె గ్రామంలో పలు కుటుంబాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం పరామర్శించి, సానుభూతిని వ్యక్తం చేశారు. గ్రామంలోని గంగుల సత్తవ్వ గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఓపెన్ హార్ట్ సర్జన్ అయిన ఏగోలపు పర్శరాములును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సనుగుల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు ముస్కు ముకుందరెడ్డి, మాజీ సర్పంచ్ ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు అజయ్, నాయకులు ఏగోలపు కిష్టస్వామి గౌడ్, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలసాహిత్య సమ్మేళనం

ఎల్లారెడ్డిపేట: తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో మే 29, 30 తేదీల్లో హైదరాబాద్‌లో బాలసాహిత్య సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు బాలసాహితీవేత్త వాసరవేణి పర్శరాములు తెలిపారు. పాఠశాల స్థాయిలో తెలుగు భాష వికాసం, బడి పిల్లల్లో రచనాభిరుచి పెంపొందించడం, పత్రికల్లో బాలల రచనలకు ప్రచురణావకాశాలు, కథలు చెప్పడంలో మెలకువలు తదితర అంశాలపై సదస్సులు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల 30లోగా 96037 27234లో వాట్సాప్‌నకు పంపాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

బోయినపల్లి: మండలకేంద్రానికి చెందిన బోయిని రాజేశం కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఆయన చిన్ననాటి స్నేహితులు ఆదివారం రాజేశంకు రూ.15వేలు ఆర్థికసాయంగా అందించారు. బొటుకు తిరుపతి, శ్రీనివాస్, రాజేశం, పులి ప్రభాకర్, శ్రీనివాస్, జంగం మునీందర్, సందీప్, జూపల్లి రాములు, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేటినుంచి హనుమాన్ జయంతి ఉత్సవాలు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయంలో భక్త వీరాంజనేయ స్వామివారి జాతర జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మారుతి తెలిపారు. ఈనెల 15నుంచి జాతర కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈనెల 17న శ్రీ రామనవమి సందర్భంగా ఉద యం 11 గంటలకు సీతారామ కల్యాణం వై భవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న శ్రీ హనుమాన్ జయంతి, సాయంత్రం రథోత్స వం ఘనంగా నిర్వహించనున్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత శిక్షణను ప్రారంభిస్తున్న ప్రతినిధులు

సిరిసిల్లకల్చరల్: పద్మశాలీ అఫిషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలీసెట్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం శివనగర్‌లోని కుసుమ రామయ్య జెడ్పీ హైస్కూల్‌లో పోపా ఆధ్వర్యంలో ఉచిత పాలీసెట్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దూస రఘుపతి, రిటైర్డ్ ప్రిన్సిపాల్, సీనియర్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ గాజుల ప్రతాప్, పోపా కార్యదర్శి పున్నం చందర్, ఉపాధ్యక్షుడు గెంట్యాల భూమేశ్, మామిడాల భూపతి మాట్లాడారు. నిరుపేదలకు ఉన్నత విద్యను అందించే దిశగా పోపా సహకారమందిస్తుందన్నారు. సుమారు 70 మంది విద్యార్థులు తరగతులకు హాజరయ్యారు. కార్యక్రమంలో పోపా ప్రతినిధులు వాసాల హరిప్రసాద్, తిరుపతి, ఆనందం, కల్లెపెల్లి అశోక్, బైరి రవీందర్, పరమేశ్వర్, రాంప్రసాద్, కారంపురి రాజేశం, వేణు, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కనుకుంట్ల మధు, వైద్యులు తడుక సాయికుమార్, రవళి, పత్తిపాక అరుణ, రఘు, సతీశ్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పోపా హోమియోపతి విభాగంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. హంస హోమియోపతి కళాశాల, హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సౌజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఉచిత వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు ఈశ్వర్, డాక్టర్ సుమంత్, కాలేజ్ డైరెక్టర్, ఉమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేదీ ?



ఎన్గల్‌లో పల్లె ప్రకృతి వనంలో ఎండిపోతున్న మొక్కలు



మూడపల్లిలో ప్రకృతి వనంలో ట్రాక్‌పై పెరిగిన పిచ్చిమొక్కలు

- పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న పల్లె ప్రకృతి వనాలు
- నీరందించక ఎండిపోతున్న మొక్కలు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు

చందుర్తి: గ్రామాల్లో ఆహ్లాదం పంచేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాలపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. నిర్వహణ లోపంతో మొక్కలు, చెట్లు ఎండిపోతున్నాయి. గత ప్రభుత్వం ఆహ్లాదభరితం కల్పించేందుకు పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. ప్రారంభంలో ఆహ్లాదం పంచుతూ అందంగా కనిపించిన పల్లె ప్రకృతి వనాలు నిర్వహణను గాలికొదిలేయడంతో కళతప్పి కళా విహీనంగా మారాయి. పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పట్టించుకోకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రకృతివనాల్లో మొక్కలు ఎండిపోయాయి. పిచ్చిమొక్కలు తొలగించి, ఎండుతున్న మొక్కలు, చెట్లకు నీరందించి పూర్వవైభవం తీసుకురావాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పిచ్చి మొక్కలతో దర్శనం

ప్రకృతి వనాల్లో పూలు, పండ్ల మొక్కలతో పాటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ప్రకృతి వనాలను ఎకరం స్థలంలో ఏర్పాటు చేశారు. ఆహ్లాదం కోసం వెళ్లే ప్రజలు ఎక్కడ విషపురుగులు ఉంటాయోనని భయపడే పరిస్థితి నెలకొంది. అధికారులు పల్లెప్రగతిలో రోడ్ల వెంబడి చెత్తాచెదారం లేకుండా వీధుల శుభ్రతపై దృష్టిసారిస్తున్నారే తప్ప పల్లె ప్రకృతి వ నాల నిర్వహణను జీపీ సిబ్బంది పూర్తిగా విస్మరించారు.

వాకింగ్ ట్రాక్‌ది అదే పరిస్థితి..

పల్లెప్రకృతి వనాల్లో ఉదయం పూట నడిచేందుకు ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ల నిండా గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. కొన్ని వనాల్లో వ్యయభారాన్ని దృష్టిలో ఉంచుకొని ట్రాక్‌లు ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని గ్రామాల్లో సర్పంచుల పాలనలో ఇష్టానుసారంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారన్న విమర్శలున్నాయి.

మొక్కుబడిగా పనులు

ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో కొందరు సర్పంచ్‌లు ప్రకృతి వనాల్లో మొక్కలు నాటి చేతులేత్తారు. పార్కులను మరిపించే రీ తిలో ప్రకృతి వనాలను తీర్చిదిద్దేందుకు చిన్న పిల్లలకు ఉయ్యాలు, జారుడు బండ వంటి పరికరాలను అమర్చుకునేందుకు ఇతర నిధులను ఖర్చు చేసుకునేందుకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిన చాలా గ్రామాల్లో పాలక వర్గం ఇతరు నిధులను వినియోగించుకునేందుకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు అసక్తిని కనబర్చలేదని మండల స్థాయి అధికారులు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రకృతి వనాల ఏర్పాటుకు యోగ్యం కాని స్థలాలను ఎంపిక చేసిన వారు కూడా ఉన్నారని చెప్పడంలో సందేహం లేదు. పల్లె ప్రకతి వనం ఏర్పాటుకు రూ.10లక్షల మేరకు ఖర్చు చేసుకునేందుకు ఆవకాశం కల్పించింది. కానీ పూర్తి స్థాయిలో పనులు చేయించిన వారిలో కొందరే ఉన్నారు. అసంపూర్తి పనులతో చేతులు దులుపుకున్న గ్రామాల్లో పూర్తి స్థాయి పనులను పూర్తి చేయించి వాటికి వైభవాన్ని తీసుకురావాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు



పల్లె ప్రకృతి వనాలను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో వనాల్లోని మొ క్కల న్నీ ఎండిపోతున్నాయి. కనీసం రెండు, మూడ్రోజుల కోసారైనా నీరందిస్తే మొక్కలు ఎండి పోకుండా ఉంటాయి. ప్రకృతి వనంలోనే కాకుండా హరితహారంలో రోడ్లవెంట నాటిన మొక్కలు కూడా ఎండుతున్నాయి. అధికారులు దృష్టిసారించి మొక్కలు ఎండిపోకుండా కాపాడాలి.

– వట్టింల బాలయ్య, మూడపల్లి

మొక్కలకు నీరందిస్తాం



ఎండలు బాగా పెరిగాయి. ఎండ వేడిమికి తట్టుకోలేక నాటిన మొక్కలు, చెట్లు ఎండిపోతున్నాయి. పల్లె ప్రకృతి వనంలో తరచూ నీరు పోయడంతో కలుపు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. పిచ్చి, గడ్డి మొక్కలు తొలగించి ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోకుండా నీరందించేలా చర్యలు తీసుకుంటాం.

– బండి ప్రదీప్‌కుమార్, ఇన్‌చార్జి, ఎంపీడీవో, చందుర్తి

వియత్నాంలో ఉగాది వేడుకలు



సిరిసిల్ల: తెలుగు అసోసియేషన్ వియత్నాం (టీఏవీ)రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను నిర్వహించారు. వియత్నాంలోని మైహౌస్ సైగాన్ హోటల్, హో చి మిన్ సిటీలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఇండియన్ కాన్సులేట్ జనరల్ మదన్ మోహన్ సేథీ హాజరయ్యారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రవాసులు పాల్గొన్నారు. గాయకులు అనుదీప్, మేఘన, శాస్త్రీయ నృత్యకారులు నుయెన్ మాన్ తుంగ్, నవ్య, దివ్యకుమారి, పూజారి నాగ శివ తదితరులు ప్రదర్శనలు ఇచ్చారు. నిర్వాహకులు దేవేందర్ వేముల, శ్రీనివాస్ బజ్జూరి, లోచెర్ల ప్రసాద్, జయ కృష్ణ పసుమర్తి, సంతోష్ కుమార్ బెహరా, శంకర్ గౌడ్ బొల్లారం, నాగరాజు గౌడ్, బాలాజీ, దివ్య, రాధిక, శ్రీలత, వందన, పూనమ్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌కు తరలిన కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్ : పొన్నం దీక్ష వద్ద కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో తలపెట్టిన దీక్షకు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు ఆదివారం పెద్దఎత్తున తరలివెళ్లారు. రానున్న ఎన్నికల్లో ఎంపీ బండి సంజయ్‌ను ప్రజలు నిలదీస్తారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పందిర్ల లింగం, తిరుపతి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, దత్తాద్రి, రాజేందర్, భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి, రేవంత్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, తదితరులున్నారు.

ముస్తాబాద్: కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ తలపెట్టిన దీక్షకు ఆదివారం మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీ బండి సంజయ్ ఈ ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలన్నారు. జెడ్పీటీసీ నర్సయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు చక్రధర్‌రెడ్డి, అంజన్‌రావు, రాజిరెడ్డి, రాజు, యాదగిరిగౌడ్, నర్సింలు, భాను, నరేశ్,వెల్ముల రాంరెడ్డి తదితరులున్నారు.

కార్యవర్గం ఎన్నిక

తంగళ్లపల్లి: మండలంలోని పద్మనగర్ గ్రామ పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోర శ్రీకాంత్, ఉ పాధ్యక్షుడిగా కందికట్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సంతోష్, సాంస్కృతిక కా ర్యదర్శి అమర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.